నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

గురువారం
12 డిసెంబర్
2024
పేజీలు 8

నల్లపాడు, బీబీనగర్ రైల్వే ట్రాక్ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ లైన్ నిర్మాణం కోసం గత కొంతకాలం నుంచి ప్రయాణికులు ఎదురుచూస్తున్నారు. అతి త్వరలో వీరి కల నెరవేరబోతోంది. ఆరు దశల్లో పందులు పూర్తి చేయడానికి రైల్వే శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రూ.1,871 కోట్లు ఖర్చవుతుందని అధికారులు అంచనా వేశారు. కేటాయించింది నిధులతో తొలి ఏడాది పందులు పూర్తిచేయాలని భావిస్తున్నారు. నడికుడి - కుక్కడం మధ్య రూ.587 కోట్లతో 49 కిలోమీటర్ల పనులను రైల్వే శాఖ ఇటీవల ప్రారంభించింది. ఈ పనులు వేగంగా సాగుతున్నాయి. నల్లపాడు- బెల్లంకొండ మధ్య రూ.600 కోట్లతో 56 కి మీ పాడవునా రైల్వే పనులు చేసేందుకు ఇప్పటికే టెండర్లు పిలిచారు. ఇదిలా ఉండగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య కీలకమైన నల్లపాడు బీబీనగర్ మధ్య రెండో రైల్వే లైన్, రైల్వే లైన్ విద్యుత్ పునరుద్ధరణకు కేంద్ర రైల్వే శాఖ ఇప్పటికే పచ్చ జెండా ఊపింది. ఈ పాదలను కూడా త్వరితగతులు పూర్తి చేసేందుకు రైల్వే శాఖ. సన్నద్ధమవుతోంది...

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో






# పట్టాలెక్కిన నల్లపాడు-బీబీనగర్ రైల్వే ప్రాజెక్టు

- నడికుడి-కుక్కడం మధ్య ప్రారంభమైన పనులు
- ఆరు దశల్లో పందులు పూర్తి చేస్తే ఎందుకు నిర్ణయం
- రైల్వే లైన్ విద్యుదీకరణకు చర్యలు
- తొలి విడత పనులకు నిధులు సిద్ధం చేసిన రైల్వే శాఖ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఎన్నో ఎళ్ల నుంచి ఎదురు చూస్తున్న నల్లపాడు-బీబీనగర్ రైల్వే ప్రాజెక్టు పనులు ఊపందుకున్నాయి. ఆరు దశల్లో పనులు పూర్తి చేయాలని నిర్ణయించారు. తొలి ఏడాదే మూడు చోట్ల సుమారు రూ.1,871 కోట్ల అంచనా వ్యయంతో పనులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. నడికుడి - కుక్కడం మధ్య రూ.571 కోట్లతో 47 కి.మీ. పనులు ఇటీవలే ప్రారంభించారు. కుక్కడం - వెలిగొండ మధ్య రూ.700 కోట్లతో 75 కి.మీ పనులు చేసేందుకు గుత్తేదారుడ్ని ఎంపిక చేశారు. నల్లపాడు-బెల్లంకొండ మధ్య రూ.600 కోట్లతో 56 కి.మీ పనులకు టెండర్ల పనులు ప్రారంభించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య కీలకమైన బీబీనగర్ (పగిడిపల్లి) - నల్లపాడు మధ్య రెండో రైల్వే లైను నిర్మాణం, విద్యుదీకరణ పనులు వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న ప్రాజెక్టు పనులు మొదలు కావడంతో ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**మొత్తం ఆరు దశల్లో...**

నల్లపాడు-బీబీనగర్ మధ్య 248 కి.మీ లైను నిర్మాణానికి రూ.2,853 కోట్లు ఖర్చు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. ఈ మొత్తాన్ని పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే భరించనుంది. ఈ మార్గం మొత్తం ఆరు దశల్లో పూర్తి చేయాలని కన్‌స్ట్రక్షన్ విభాగం అధికారులు ప్రాథమికంగా నిర్ణయించారు. పనులు పూర్తయిన మార్గాన్ని వెంటనే వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించారు. తొలి దశలో కుక్కడం -నడికుడి పనులు ఇప్పటికే కాంట్రాక్టరు ప్రారంభించారు. కుక్కడం - వెలిగొండ పనులను కాంట్రాక్టరుకు అప్పగించారు. నల్లపాడు-బెల్లంకొండ మధ్య పనుల కోసం టెండర్ల ప్రక్రియ ప్రారంభించారు. రెండో రైల్వే లైను నిర్మాణానికి మొత్తం 200 హెక్టార్ల భూమి అవసరమని అంచనా వేశారు. ఇందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిధిలో 135 హెక్టార్లు, మిగిలింది తెలంగాణలో ఉంది. భూసేకరణ ప్రక్రియ చురుగ్గా జరుగుతోంది.

**ఈ మార్గంలో సింగిల్ లైను**

సికింద్రాబాద్ నుంచి బీబీనగర్ వరకు రెండు లైన్ల రైలు మార్గం ఉంది. ఆ తర్వాత పగిడిపల్లి స్టేషన్ నుంచి నల్గొండ-మిర్యాలగూడ.. ఆంధ్రప్రదేశ్‌లోని నల్లపాడు వరకు ఒక లైను మాత్రమే ఉంది. దీంతో ఈ మార్గంలో ఒక రైలు వస్తుంటే మరో బండిని స్టేషన్లో

మిగతా 3వ పేజీలో

# పేదల ఆకలి తీర్చే పార్టీ తెదేపా

**ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు వెల్లడి - సినీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జీవి, మక్కెన**




**వినుకొండ మేజర్ న్యూస్ :** ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్ ఐక్య సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జీవీ, మక్కెన రాష్ట్రంలో అన్ని మతాలను సమంగా గౌరవించే, పేదల ఆకలి తీర్చే పార్టీ తెలుగుదేశం అన్నారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఆధ్యాత్మిక జ్ఞానం అనేది.. హిందూ మతమైనా , క్రైస్తవ మతమైనా ఎవరి విశ్వాసాలు వారివని పేర్కొన్నారు. వినుకొండ వెల్లటూరు రోడ్డులో ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్(ఏఐసీసీ) ఆధ్వర్యంలో ఐక్య సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. చిలకలూరిపేట శాంతి నిలయం పాస్టర్ బ్రదర్ క్రిస్టఫర్ క్రీస్తు శాంతి సందేశాలు అందజేశారు. ప్రత్యేక ప్రార్ధనలు చేసి జీవీ ఆంజనేయులు, మక్కెనకు దీవెనలు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ భగవంతుడిచ్చిన అధికారంతో పేదల అభ్యున్నతి, ఈ ప్రాంత అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తా అన్నారు. వినుకొండ పాస్టర్స్ కాలనీ ఏర్పాటుకు తనవంతు సహకారం కూడా అందించానని తెలిపారు. ప్రభుత్వం ద్వారా పాస్టర్స్ కాలనీకి విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని, అదేవిధంగా రహదారులు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. అలానే ప్రతి మండలంలో కూడా క్రిస్టియన్ భవన్ ఆవశ్యకత ఉందన్నారు. సన్మార్గంలో జీవితం, సంతోషంగా ఉండటానికి ప్రభువు ఇచ్చిన జ్ఞానం ఉపయోగపడుతుందని వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో వినుకొండకు క్రిస్టియన్ భవన్ తీసుకురావడానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు.

# అక్రమంగా రేషన్ తరలిస్తున్న ఎండియు వాహనం స్వాధీనం

**అరుండల్ పేట పోలీసుల అదుపులో నలుగురు**



**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు లోని శ్రీ నగర్ నుంచి పిడిఎస్ రేషన్ ను అక్రమ పద్ధతిలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎండియు వాహనం లో తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు పోలీసులు నిఘా వేసి వాహనం తో పాటు నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు అరుండల్ పేట సీఐ వీరాస్వామి బుధవారం విలేకరులతో తెలిపారు. బుధవారం తెల్లవారుజామున పోలీస్ పెట్రోలింగ్ జరుగుతున్న వేళ అనుమానిత వాహనాన్ని అపి అదుపులోకి తీసుకున్నమన్నారు. వాహనంలో డ్రైవర్ తో పాటు తెల్ల రేషన్ కార్డు దారులకు సప్లై చేయాల్సిన బియ్యం అక్రమ మార్గంలో తరలించేందుకు ముగ్గురు వ్యక్తులతో రామకృష్ణ అనే వ్యక్తి ఒప్పందం చేసుకుని కూలికి తెచ్చినట్లు రామకృష్ణ వెల్లడించారని తెలిపారు. అయితే ప్రభుత్వం నియమించిన ఎం డి యు వాహనం డ్రైవర్ వద్ద ఉండాల్సిన వాహనం ప్రయివేటు వ్యక్తుల చేతుల్లోకి ఎలా వెళ్ళింది, సదరు రామకృష్ణ అనే వ్యక్తితో రేషన్ మాఫియాకు అలాగే ఎం డి యు డ్రైవర్ కు ఉన్న సంబంధం ఏమిటి అనే కోణంలో విచారణ చేహస్తున్నట్లు సీఐ వెల్లడించారు. అలాగే ఈ బియ్యం ఎక్కడి నుండి ఎక్కడికి వెళ్తున్నాయి అనే సమాచారం కూడా రాబట్టాల్సి ఉందన్నారు. అంతే కాక ఏదైనా షాపులో నుండి ఈ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారా.. దీని వెనుక సూత్ర ధారి ఎవరు అనేది కూడా విచారణలో తెలియాల్సి ఉందన్నారు. ఇదిలా ఉంటే గుంటూరు నగరాన్ని రేషన్ మాఫియా డాన్ లు రెండు ముక్కలుగా చేసుకుని పంచుకున్నారని ఈ పంపకాలకు సహకరిస్తున్న స్థానిక ఎమ్మెల్యే లకు బియ్యం వ్యాపారుల నుండి ముడుపుల రూపంలో వాటాలు అందుతున్నాయని ప్రచారంలో ఉంది. అదే వాస్తవం ఐతే ఈ కేసులో సూత్రాదారులని వదిలేసే అవకాశం ఉంది. డాన్ వద్ద గుమస్తాగా చేస్తున్న రామకృష్ణ అనే వ్యక్తిని "బలి పశువును" చేసి జైలుకు పంపించేందుకు బుధవారం మంతనాలు చేసే అవకాశం ఉంది. ఏది ఏమైనా రాష్ట్ర ప్రభుత్వం రేషన్ మాఫియా పట్ల కఠినంగా వ్యవహారిస్తున్న ఈ పరిస్థితులలో పోలీసులు అలాగే మాఫియా వద్ద మామూళ్లు తీసుకునే నేతలు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది.

# ఏపీకి త్వరలో కొత్త డీజీపీ !

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

కొత్త ఏడాదిలో ఆంధ్రప్రదేశ్‌కు కొత్త డీజీపీ వచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుత డీజీపీ ద్వారకా తిరుమల రావు ఏడాది చివరిలో రిటైర్ కానున్నారు. ఆయన పదవికాలం పొడిగించే అవకాశం లేదని తెలుస్తోంది. ఇప్పటి వరకూ చీఫ్ సెక్రటరీ పదవీ కాలం పొడిగించేవారు కానీ డీజీపీ పదవి కాలాన్ని పొడిగించిన సందర్భాలు లేవు. ద్వారకా తిరుమలరావు పదవి కాలం పొడిగింపునకు చంద్రబాబు ప్రయత్నం చేస్తారా మరొకరికి చాన్సిస్తారా అన్నది త్వరలో తెలియనుంది. ఇప్పటికే ఆయన రిటైర్మెంట్ డేట్ పై సీఎఫ్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఉన్న ఐపీఎస్ అధికారుల్లో అత్యంత సీనియర్ ద్వారకా తిరుమలరావు, ఎన్నికల సంఘం ఎన్నికల సమయంలో రాజేంద్రనాథ్ రెడ్డిని డీజీపీగా తప్పించింది.నిజానికి ఆయన సీనియార్టీలో టాప్ టెన్ లో లేరు.కానీ జగన్ రెడ్డి మనోజ్ అనుకుని ఆయనకు అందలం ఎక్కించారు. ఎన్నికల సమయంలో ఈసీ ఆయనను తప్పించి సీనియర్టీలో మొదటిస్థానంలో ఉన్న ద్వారకా తిరుమలరావును కూడా కాదని హరీష్ కుమార్ గుప్తాకు చాన్సిచ్చింది. ప్రభుత్వం ఏర్పడిన తరవాత కొన్నాళ్లు గుప్తానే డీజీపీగానే ఉన్నారు కానీ తర్వాత ద్వారకా తిరుమలరావుకు చాన్సిచ్చారు. చంద్రబాబు డీజీపీ విషయంలో నిబంధనల ప్రకారం వెళ్తారు. సీనియార్టీకి గౌరవం ఇస్తారు. అదేసమయంలో సమర్తత చూస్తారు. సీనియార్టీ ఉన్నా.. అంచనాలకు అనుగుణంగా పని చేస్తారని అనుకోకపోతే పదవి ఇవ్వరు. ద్వారకా తిరుమలరావు తర్వాత మళ్లీ హరీష్ గుప్తాకే చాన్స్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయని అధికారవర్గాలు అంచనా వేస్తున్నాయి. ఎవరు డీజీపీగా ఉన్నా.. వైసీపీ హాయాంలో సవాంగ్, రాజేంద్రనాథ్ రెడ్డి తరహాలో విచ్చలవిడిగా వ్యవహరించే అవకాశం మాత్రం ఉండదని గుర్తు చేస్తున్నారు.

## పారదర్శకంగా సమ్మటివ్ అసెస్మెంట్ టర్మ్ -1 పరీక్షలు

**డిఈఓ సి.వి. రేణుక**

**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి, సి.వి. రేణుక గుంటూరు నగరంలోని స్టాల్ బాలికల ఉన్నత పాఠశాల, నగరంపాలెం, పట్టాభిపురం నగర పాలక ఉన్నత పాఠశాల, పట్టాభిపురం పాఠశాలలలో జరుగుచున్న సమ్మటివ్ అసెస్మెంట్ టర్మ్ –1 పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భముగా మాట్లాడుతూ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు పరీక్షలు సమర్థవంతముగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని, పరీక్షలు అయిపోయిన అనంతరం సమ్మటివ్ అసెస్మెంట్ టర్మ్ –1 అన్ని సబ్జెక్టుల పశ్నలకు జవాబులు పూర్తిగా చదివించాలని, ఏ రోజు పరీక్ష పేపర్లు ఆ రోజు ఒక గంట ముందుగా సంబంధిత కేంద్రముల నుండి తెప్పించుకొని నిర్వహించాలని ఎవరు అశ్రద్ధ చేయవద్దని గుంటూరు జిల్లాకు మంచి పేరు తెప్పించే విధముగా అందరూ కృషి చేయాలని సి.వి. రేణుక అన్నారు.

## సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు : ఆర్డీవో మధులత




**నూజెండ్ల మేజర్ న్యూస్ :** రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసి గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతుందని ఆర్డీవో మధులత అన్నారు. మండలంలోని ముక్కెళ్లపాడు గ్రామ సచివాలయ ఆవరణలో తాసిల్దార్ జి.రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో మధులత మాట్లాడుతూ రైతులకు భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సును ఏర్పాటు చేయడం జరుగుతుందని రైతుల మధ్య నెలకొన్న భూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటారన్నారు. అధికారులతో మాట్లాడుతూ సమస్యలపై వచ్చిన ప్రజలను ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా రైతుల సమస్యలను పరిష్కరించే విధంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సంద్ర రామకృష్ణ, సర్పంచ్ లు సింగంశెట్టి బాల వెంకటప్రసాద్, గోగులపాటి పున్నయ్య, విఆర్వోలు,పంచాయతీ సెక్రెటరీ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కర్బన ఉత్ప్రేరిత చర్యల ద్వారా విప్లవాత్మక ఫలితాలు

- ఐఐటీ కాన్పూర్ నుంచి పద్మశ్రీ, ప్రొఫెసర్ వీకే.సింగ్
- విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఘనంగా ప్రారంభమైన ఇంటర్నేషనల్ సెమినార్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

కొత్త విధానాలు, ప్రయోగాలు, కర్బన ఉత్ప్రేరిత చర్యల ద్వారా విప్లవాత్మక ఫలితాలను సాధించవచ్చునని ఐఐటీ కాన్పూర్ నుంచి పద్మశ్రీ, ప్రొఫెసర్ వీకే.సింగ్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్శిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ, న్యూఢిల్లీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఐఎఫ్‌సీపీఏఆర్ (ఇండో–ఫ్రెంచ్ సెంటర్ ఫర్ ద ప్రమోషన్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ రీసెర్చ్), సీఈఎఫ్ఐపీఆర్ఏ (సెంటర్ ఫ్రాంకో–ఇండీన్ పౌర్‌లా ప్రమోషన్ డీ లా రీసెర్చ్ అవంకీ)ల ఆర్థిక సౌజన్యంతో జాయింట్ ఇండో–ఫ్రెంచ్ ఇంటర్నేషనల్ సెమినార్ ఆన్ “ ఎక్స్‌ప్లోరింగ్ కాంటెంపోరరి విస్టాస్ ఇన్ అప్లైయింగ్ (ఆర్గానో) కాటలిసిస్ ఫర్ ఫార్మా ఇండస్ట్రీ: ఫర్ సస్టేయినింగ్ ఫ్యూచర్” అనే అంశంపై మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఇంటర్నేషనల్ సెమినార్‌ను బుధవారం ఘనంగా ప్రారంభించారు. ముందుగా ఇంటర్నేషనల్ సెమినార్‌కు సంబంధించిన బ్రౌచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐఐటీ కాన్పూర్ నుంచి పద్మశ్రీ, ప్రొఫెసర్ వీకే.సింగ్ మాట్లాడుతూ క్రియేటివిటీ ద్వారా పర్యావరణ అనుకూల కాటలిస్ట్‌లను అభివృద్ధి చేయడం సులభమని, ఇది గ్రీన్ కెమిస్ట్రీ దిశగా ముందడుగు వేసినట్లవుతుందన్నారు. తక్కువ ఖర్చుతో సమర్థవంతమైన కాటలిటిక్ ప్రక్రియలను రూపొందించినట్లైతే పరిశ్రమలకు లాభదాయకమన్నారు. అదే విధంగా క్రియేటివిటీ సహాయంతో ప్రత్యేకమైన అసిమ్మెట్రిక్ సింథసిస్ మార్గాలు అభివృద్ధి చేసి, కొత్త ఔషధ సమ్మేళనాలను తయారు చేయవచ్చునని పేర్కొన్నారు. అసమాన కాటలిసిస్ ప్రక్రియలలో నాణ్యతను పెంచడం, సమర్థతను మెరుగుపరచడం కూడా సాధ్యమవుతుందన్నారు. నిర్దిష్ట సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేకమైన రసాయన పద్ధతులను కూడా సృష్టించవచ్చునని పేర్కొన్నారు. అసిమ్మెట్రిక్ ఆర్గానోకాటలిసిస్‌లో సృజనాత్మక ఆలోచనలు కొత్త టెక్నాలజీల అభివృద్ధికి దారి తీస్తాయని అభిప్రాయపడ్డారు. అంతే కాకుండా అసిమ్మెట్రిక్ ఆర్గానోకాటలిసిస్ అనేది రసాయన శాస్త్రంలో అత్యంత ఆసక్తికరమైన పరిశోధనలలో ఒకటని, దీని ద్వారా పరిశ్రమలకు, పరిశోధనలకు, పర్యావరణానికి కలిగే ప్రయోజ నాలను ప్రజలకు అందించడంలో క్రియేటివిటీ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన సీఈఎఫ్ఐపీఆర్ఏ డైరెక్టర్ ప్రొఫెసర్ నితిన్ సేథ్ మాట్లాడుతూ సీఫిప్రా ద్వారా భారతదేశం మరియు ఫ్రాన్స్ దేశాల మధ్య శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అనేక పద్ధతుల్లో మౌలిక సహకారం జరుగుతోందన్నారు. దీని ద్వారా తాజా ఆవిష్కరణలతో పాటు పరిశోధనలు ంగా జరుగుతాయన్నారు. సీఫిప్రా సముచితమైన నిధులు, వనరులు అందించి, సైన్సు పరిశోధనల్లో నూతన ఆవిష్కరణలకు దోహదపడుతుందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, పరిశోధనలు చేసేవారికి ఇది ఎంతో ఉపయుక్తమన్నారు. అంతేకాకుండా భారత విద్యార్థులు ఫ్రాన్స్‌లో ఉన్నత విద్య, పరిశోధనలకు అవకాశం పొందుతారన్నారు. ఇది విద్యార్థుల్లో జ్ఞానం, అనుభవం, సామర్థ్యాలను పెంపొందిస్తుందన్నారు. సీఫిప్రా ప్రాజెక్టులు భారతదేశం %–% ఫ్రాన్స్ దేశాల ఆర్థిక వ్యవస్థలకు కూడా సహకారం అందిస్తాయన్నారు. పరిశోధన ద్వారా కొత్త ఆవిష్కరణలు, టెక్నాలజీ అభివృద్ధి వల్ల పర్యావరణ అనుకూల ఉత్పత్తులు, సర్వీసులు అభివృద్ధి చెందుతాయన్నారు. కార్యక్రమంలో వివిధ దేశాల ప్రతినిధులు, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ నుంచి ప్రొఫెసర్ డి బి రామాచారి, ఢిల్లీ యూనివర్సిటీ నుంచి ప్రొఫెసర్ పి వెంకటేశు, ఐఐటి ఖరగ్పూర్ నుంచి ప్రొఫెసర్ మధుసూదన్, వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్జీలను త్వరితగతన పరిష్కరిస్తాం : దాచేపల్లి తాశీల్దార్ కుటుంబరావు



**దాచేపల్లి మేజర్ న్యూస్ :** దాచేపల్లి మండలంలో మాదినపాడు కొత్తూరు సారంగపల్లి అగ్రహారం గ్రామంలో దాచేపల్లి తాసిల్దార్ కుటుంబరావు గ్రామసభ ను నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు సమస్యల పరిష్కార ముఖ్య ఉద్దేశమే ఈ రెవెన్యూ సదస్సు అని ఆయన అన్నారు. భూ సమస్యలను పరిష్కరించడమే రెవిన్యూ సదస్సుల ధ్యేయమని మూటిషన్ కొరకు వచ్చిన అర్జీలను 15 రోజుల్లో పరిష్కరిస్తామని డిజిటల్ సైన్ క్యాస్ట్ ఇన్కమ్ మిగిలిన ధ్రువపత్రాలను ఒక రోజులోనే పరిష్కరిస్తామని దాచేపల్లి మండల తాసిల్దార్ కుటుంబరావు అన్నారు. బుధవారం దాచేపల్లి మండల పరిధిలోని మాదనపాడు కొత్తూరు సారంగపల్లి అగ్రహారం గ్రామంలో రెవెన్యూ గ్రామ సదస్సులో పాల్గొన్నారు. ఏళ్ల తరబడి చిన్న చిన్న కారణాలతో పేద వర్గాల ప్రజలు. రైతులు భూ వివాద సమస్యలతో చితికి పోతున్నారని ,ఇలాంటి వాటికి రెవెన్యూ గ్రామ సదస్సులు పరిష్కార వేదికలుగా మారుతాయన్నారు .గ్రామ సభలో వచ్చిన13 అర్జీలను స్వీకరించి తద్వారా అర్జీకి ఆన్లైన్ నెంబర్ ఇస్తామని ఆయన అన్నారు .రెవెన్యూ సదస్సులో ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ మండల సర్వేయర్ శ్రీనివాసరావు, డిప్యూటీ తాసిల్దార్, రెవిన్ ఇన్స్పెక్టర్ శరత్ గ్రామ రెవెన్యూ అధికారి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# రెవెన్యూ గ్రామ సభలకు 47 అర్జీలు : తహశీల్దార్ క్షమారాణి





**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలం పిల్లుట్ల కొత్త గణేశుని పాడు గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ గ్రామ సభలకు 47 అర్జీలు అందినట్లు మండల తాసిల్దార్ క్షమారాణి తెలిపారు ఈ రెండు గ్రామాల్లో రైతులు తమ పంట పొలాలకు సంబంధించిన భూములను ఆన్లైన్ చేయాలని అలాగే భూ రిసర్వే ప్రభుత్వ భూముల ఆక్రమాలపై రైతుల వద్ద నుండి అర్జీలు అందాయన్నారు గ్రామసభల ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను కూడా గ్రామసభ దృష్టికి తీసుకురావచ్చునని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఈ అవకాశాన్ని రైతులు ప్రజలు ఉపయోగించుకోవాలని తహసిల్దార్ క్షమారాణి కోరారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ కోటేశ్వరరావు, మండల సర్వేయర్ సాల్మన్ రాజు,ఆయా గ్రామాల వీఆర్వోలు గ్రామ సర్పంచ్ లగవరపు శివ పార్వతి సాంబశివరావు సత్యనారాయణ రాజు గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు

# సత్తెనపల్లి వైసీపీ ఇన్‌చార్జిగా ఆళ్ళ శ్రీనివాసరెడ్డి..!?



**త్వరలో అధినేత జగన్ ప్రకటించే అవకాశం**

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి ప్రస్తుతం పార్టీ బలోపేతంపై ప్రధానంగా దృష్టి సాధించారు. ఈ నేపథ్యంలో పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గానికి సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారని తెలుస్తుంది. గతంలో సత్తెనపల్లి నుండి ప్రాతినిధ్యం వహించిన మాజీ మంత్రి అంబటి రాంబాబు ప్రస్తుతం గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టారు. దీంతో సత్తెనపల్లి ఇన్చార్జి పదవి ఖాళీగా ఉంది.పార్టీ నాయకులు, కార్యకర్తలు నాయకత్వ లోపంతో ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడకు ఒక బలమైన నేతను ఇన్చార్జిగా ఇవ్వాలని పట్టుబడుతున్నారు. తాజాగా అధినేత జగన్ సత్తెనపల్లి ఇన్చార్జిపై ఒక స్పష్టతనిస్తున్నారని తెలిసింది. తాడికొండకు చెందిన ఒక ప్రముఖ పారిశ్రామికవేత్త, రైల్వే కాంట్రాక్టర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డిని సత్తెనపల్లి ఇన్చార్జిగా పంపిస్తున్నారని విశ్వసనీయ సమాచారం. మరికొద్ది రోజుల్లోనే అధికారిక ప్రకటన రానుందని అంటున్నారు. ఆళ్ల శ్రీనివాసరెడ్డి తండ్రి ఆళ్ళ వెంకటేశ్వరరెడ్డి ఒక రైతు. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన శ్రీనివాస్ రెడ్డి రైల్వే కాంట్రాక్టర్ గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఆర్థికంగా బలంగా ఎదిగారు. మొదటి నుంచి వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమాని. జగన్మోహన్ రెడ్డి పార్టీ పెట్టిన తర్వాత 2014లో వైసీపీ అభ్యర్థిగా తాడికొండ నుండి జెడ్పీటీసీగా పోటీ చేసి ఓడిపోయారు. అయినా ప్రజలకు సేవ చేయాలన్న బలమైన ఆకాంక్ష ఆయన్ని రాజకీయా లలో కొనసాగేలా చేశాయి. అధినేత వైయస్ జగన్ కు విధేయుడుగా, ఆయన ప్రోత్సాహంతో, ఆశీస్సులతో మరికొద్ది రోజుల్లో సత్తెనపల్లి వైసీపీ ఇన్చార్జిగా అధికారిక ప్రకటన వస్తుందని వైసీపీని బలోపేతం చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తాడని ఆళ్ల శ్రీనివాసరెడ్డి అనుచరులు చెప్తున్నారు.

# కలెక్టర్ల సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి






**గుంటూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర భవిష్యత్ లక్ష్యాలు, కార్యాచరణ ప్రణాళిక.. తదితర అంశాలపై.. బుధవారం రాష్ట్ర సచివాలయంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సదస్సును ప్రారంభిచారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సుకు గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి హాజరయ్యారు. కాగా.ఈ కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించేందుకు గుంటూరు కలెక్టరేట్ విసి హాలు లో డిఆర్ఓ ఖాజావలి , అధికారులు హాజరయ్యారు. ఈ సదస్సులో భాగంగా... భవిష్యత్ లక్ష్యాలపై కలెక్టర్లకు సీఎం దిశానిర్దేశం చేశారు. 6 నెలల పాలనలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి అంశాలపై సమీక్షించారు. శాంతి భద్రతలపై డీజీపీ, ఎస్పీలతో కూడా ఆరా తీశారు. ముఖ్యమంత్రి.. స్వర్ణాంధ్రప్రదేశ్ - 2047 విజన్ డాక్యుమెంట్ ప్రజంటేషన్‌ను ఇచ్చారు. నూతనంగా తీసుకొచ్చిన పాలసీలపై జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేయడంతో పాటు.. నాలుగున్నరేళ్ల ఎలాంటి లక్ష్యాలతో ముందుకెళ్లాలని సూచనలు చేశారు. అంతేకాకుండా ఆర్టీజీఎస్, వినతుల పరిష్కారం, గ్రామ, వార్డు సచివాలయాలు, వాట్సప్ గవర్నెన్స్, ప్రజల్లో సానుకూల దృక్పథం వంటి అంశాలపై చర్చించారు. వ్యవసాయం, పశుసంవర్ధక, ఉద్యాన, పౌరసరఫరాలు, అటవీ, జలవనరులు, పంచాయతీరాజ్ వంటి శాఖలపై సమీక్షించారు. గురువారం పరిశ్రమలు, ఐటీ, పెట్టుబడులు, విద్యుత్, మానవ వనరులు, రవాణా, రోడ్లు భవనాలు, గృహ నిర్మాణం, వైద్యం, ఆరోగ్యం వంటి రంగాలపై సమీక్ష నిర్వహిస్తారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. ఆరు నెలల సమయంలో జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి కాన్ఫరెన్స్ నిర్వహించడం ఇది రెండవ సారి.

## పంచాయతీల సుస్థిర అభివృద్ధిపై శిక్షణ



**నకరికల్లు మేజర్ న్యూస్ :** వివిధ శాఖల సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించుటకై నకరికల్లు మండల పరిషత్ సమావేశ నందు బుధవారం ఎంపీడీవో జి కాశయ్య ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు.. అన్ని రంగాల్లో పంచాయతీలు అభివృద్ధి సాధించాలని కోర్సు డైరెక్టర్ కాశయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కోర్స్ డైరెక్టర్ కె.వి ఎస్ .ప్రసాద్,మండలస్థాయి అధికారులు,అంగన్వాడి సూపర్వైజర్లు,ఆరోగ్య సిబ్బంది, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు,డిజిటల్ అసిస్టెంట్లు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు..

# వాళ్లను కార్మికులుగా మార్చి పని చేపిస్తే చర్యలు

**కార్మిక శాఖ కమిషనర్ గాయత్రీ దేవి హెచ్చరిక**

**గుంటూరు, మేజర్ న్యూస్ :** నేటి సూర్య దిన పత్రిక లో వచ్చిన బాల కార్మికుల గురించి 'వసివాడుతున్న బాల్యం. కథనంపై కార్మిక శాఖ అధికారులు బుధవారం అందించారు. ఈ మేరకు కార్మిక శాఖ కమిషనర్ ఏ. గాయత్రి దేవి ఒక ప్రకటన విడుదల చేశారు బాల కార్మిక వ్యవస్థను రూపుమాపుటకు కార్మిక శాఖ నిరంతరం. పనిచేస్తుందన్నారు , ఇతర శాఖలతో అనగా డిస్ట్రిక్ట్ టాస్క్ పోర్సు కమిటీ , ఇతర లైన్ డిపార్ట్మెంట్స్ తో కలిసి ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. దీనిలో భాగంగా సిఐడి, పోలీస్ శాఖ తో కలిసి మూడు నాలుగు దఫాలుగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించామన్నారు.. ప్రతి బుధవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లుగా చెప్పారు. 4.01-06-2024 30-06-2024, 01-08-2024 24 31-08-2024 మరియు 21-11-2024 నుండి 20-11-2024 వరకు జరిగిన బాల కార్మిక వ్యతిరేక డ్రైవ్ లో 94 మందిలో అందులో 84 అడోలసెంట్ (14 వయసు పై బడిన పిల్లలు) , 10 మంది (14 సంవత్సరముల లోపు వారిలో 10 మందిని చైల్డ్ వెల్ఫేర్ వారికి అప్పగించి మిగిలిన పెద్ద పిల్లలను పెట్టుకున్న యజమానిపై అథారిటీ వద్ద క్లెయిమ్ వేసి ఆ మొత్తమును పరిహారాన్ని కట్టించడం జరిగిందన్నారు.. ఇప్పటి వరకు జరిగిన డ్రైవ్ లో డిస్ట్రిక్ట్ టాస్క్ పోర్సు కమిటీ, ఇతర లైన్ డిపార్ట్మెంట్స్ తో కలిసి ప్రత్యేక టీం గా ఏర్పడి బాల కార్మికులను గుర్తించి వారిని కూడా చైల్డ్ రీహాబిలిటేషన్ సెంటర్ లకు అప్పగించడం జరిగిందన్నారు. కొద్ది రోజుల క్రితం కలెక్టరు ఆదేశముల ప్రకారము, రామిరెడ్డినగర్, గుంటూరు లో మిరపకాయలు తోడిమలు తీసే పని చేస్తున్న 16 మంది వేరే రాష్ట్రాలకు చెందిన పిల్లలను గుర్తించామన్నారు. ప్రతి సారి ఎక్కడనుడి ఫోన్ కాల్ లేదా ఫోటో మెసేజ్ వచ్చినా వెంటనే స్పందించి, ప్రత్యక తనిఖీలు నిర్వహించుట జరుగుచున్నదాని తెల్పినారు. ఇలా ఇప్పటి వరకు జరిగిన తనిఖీలలో 01-01-2024 నుండి 10-12-2024 వరకు అన్ని రకముల డ్రైవ్ లలో అనగా, బుధవారము నాడు, పాన్ ఇండియా, ఆపరేషన్ స్వేచ్ఛ లాంటి డ్రైవ్ జరుపుతూ పిల్లలను పనిలో పెట్టుకున్న యజమానులపై తీసుకొను చర్య లో భాగంగా వారిపై కోర్టు లో కేసులు దాఖలు చేసి కనీస వేతనచట్టము క్రింద కేసులు నమోదు చేసామన్నారు. 14 సంవత్సరముల లోపు పిల్లలతో పని చేయిస్తున్న నేరమని ఆమె చెప్పారు.

# పట్టాలెక్కిన నల్లపాడు - బీబీనగర్ రైల్వే ప్రాజెక్టు

(మొదటి పేజీ తరువాయి)

ఆపాల్సి వస్తోంది. ట్రాక్ సామర్థ్యంతో పోలిస్తే 140 శాతం రైళ్లు నడుస్తున్నాయి. ప్రయాణికుల రద్దీ, అవసరాల దృష్ట్యా ఈ మార్గాన రెండో లైను నిర్మాణానికి సంబంధించిన సర్వే నివేదికను రైల్వే బోర్డు పరిశీలించి ఆమోదించింది. దీంతో 248 కి.మీ లైనుకు రూ.2,853 కోట్లు మంజూరయ్యాయి. కేంద్ర కేబినెట్ కమిటీ గత ఏడాదిలోనే ఆమోద ముద్ర వేసింది. రద్దీ మార్గంతో పాటు సికింద్రాబాద్ నుంచి దక్షిణాది రాష్ట్రాలకు రాకపోకలు సాగించే కీలకమార్గం కావడంతో పనులను ఉన్నతాధికారులు నేరుగా పర్యవేక్షిస్తున్నారు.

## ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ మహిళల బాస్కెట్ బాల్ విజేత వాగ్దేవి డిగ్రీ కళాశాల కైవసం



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ మహిళల బాస్కెట్ బాల్ పోటీలు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ప్రాంగణంలో డిసెంబర్ 6, 7 తేదీలలో నిర్వహించారని, ఈ పోటీలలో వాగ్దేవి డిగ్రీ కాలేజీ జట్టు మంచి ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచిందని కళాశాల ప్రిన్సిపాల్ కపిలవాయి రాజేంద్రప్రసాద్ గారు తెలిపారు. డిసెంబర్ 20 నుండి డిసెంబర్ 23వ తేదీ వరకు మహాత్మాగాంధీ యూనివర్సిటీ, కేరళలోని కొట్టాయంలో సౌత్ జోన్ అంతరావిశ్వవిద్యాలయంలో జరిగే పోటీలలో 1. సింధూర, 2. అమూల్య, 3.దిల్ అఫ్రోజ్ ప్రాతినిధ్యం వహిస్తారని, ఈ పోటీలలో కూడా విజయం సాధించాలని, యూనివర్సిటీ జట్టుకు ఎంపికైన విద్యార్థులకు నగదు బహుమతి అందించారని కళాశాల సెక్రటరీ & కరెస్పాండంట్ రాయల శ్రీనివాసరావు గారు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్స్ కాట్ల రామకోటేశ్వరరావు, ఓగూరి నాగేశ్వరరావు, మద్దుల కోటేశ్వరరావు, సూదా సురేష్ బాబు, పాశం కృష్ణారావు, ఇస్మిపల్లి క్రిష్ణకిషోర్, అధ్యాపకులు మరియు సిబ్బంది అభినందించారు

## రేపు కలెక్టరేట్ ముందు అన్నదాతకు అండగా వైస్సార్సీపీ



**గుంటూరు మేజర్ న్యూస్ :** వైస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతులకు ప్రతి సంవత్సరం పెట్టుబడి సాయంగా రైతు భరోసా క్రింద 13,500 ఇచ్చిందని, కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఆ పథకం పేరు మార్చి 20 వేలు అందిస్తామని ఎన్నికలకు ముందు ఆర్భాటంగా ప్రచారం చేసిందని,నేడు కూటమి అధికారంలోకి వచ్చాక మాట తప్పి ఈ ఏడాది ఒక్క రూపాయి కూడా రైతులకు పెట్టుబడి సాయం అందజేయలేదని నగర మేయర్ కావటి శివనాగమనోహర్ నాయుడు పేర్కొన్నారు. అసమర్ధ ప్రభుత్వ పరిపాలనను దృష్టిలో ఉంచుకొని ఈ నెల 13వ తేదీన అన్నదాతకు అండగా వైస్సార్సీపీ అనే కార్యక్రమాన్ని రైతులతో ర్యాలీగా జిల్లా కలెక్టరేట్లకు వెళ్లి రైతులకు తక్షణం సాయం చేయాలని కలెక్టర్లకు వినతి పత్రం సమర్పించాలని మాజీ ముఖ్యమంత్రివర్యులు వైస్సార్సీపీ జాతీయ అధ్యక్షులు వైఎస్ .జగన్మోహన్ రెడ్డి ఆదేశించారన్నారు. ఈ నేపథ్యంలో గుంటూరు నగరంలోని పార్టీ జిల్లా కార్యాలయం నందు వైస్సార్సీపీ పార్టీ ముఖ్య నాయకులతో, కార్యకర్తలతో గుంటూరు జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు అంబటి రాంబాబు ఆధ్వర్యంలోబుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ పాల్గొని ప్రసంగించారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్, తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త వనమా బాల వజ్రబాబు, గుంటూరు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్ నూరి ఫాతిమా పార్టీ శ్రేణులకు పార్టీ అధినేత నుండి వెలువడిన ఆదేశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం గిట్టుబాటు ధరలతో ధాన్యాన్ని సేకరించాలి

- మాజీమంత్రి అంబటి రాంబాబు



**పెదకాకాని, మేజర్ న్యూస్:**

ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక పెట్టుబడి కూడా రాకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధరలతో ధాన్యాన్ని సేకరించాలని మాజీ మంత్రి, వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ యాదవ్‌లు మండల పరిధిలోని వెంకట కృష్ణాపురం గ్రామ రైతులతో కలిసి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం పండించిన కష్టపడి పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ప్రభుత్వం వారు గిట్టుబాటు ధరలతో ధాన్యాన్ని సేకరించాలని అన్నారు. ఈనెల 13న అన్నదాతలకు అండగా వైయస్సార్సీపి అనే కార్యక్రమంలో భాగంగా అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాలకు రైతులతో ర్యాలీ, విజ్ఞాపన పత్రం అందజేయ ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పెదకాకాని శివాలయం చైర్మన్ అమ్మిశెట్టి శంకర్రావు, మాజీ జెడ్పిటిసి తోటకూర వెంకటేశ్వరరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోళ్ళ జోసెఫ్, చాగంటి మురళీమోహన్ రెడ్డి, అగత్యవరపాడు సర్పంచ్ పిట్టు శివకృష్ణారెడ్డి, అమ్మిశెట్టి మల్లికార్జున్ రావు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల నిర్మాణానికి శ్రీకారం



**దుగ్గిరాల,మేజర్ న్యూస్:**

దుగ్గిరాల మండలం పరిధిలోని మంచికలపూడి ,పెనుమూలి కె.ఆర్ కొండూరు, గ్రామాల్లో మూడు కోట్ల 65 లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టిన రోడ్లకు బుధవారం కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు. నూతనంగా నిర్మాణం చేపడుతున్న తారు, సిసి రోడ్లకు నాయకులు శంకు స్థాపన చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇన్చార్జి ఎంపీపీ షేక్ జబీన్ సర్పంచి యార్లగడ్డ చందన దుర్గ భవాని ఎంపీటీసీ మరి.దు రామయ్య ,కొరి టాల సురేష్, కే. సంనేని వాసుబాబు ఆర్అండ్‌బిఏ ఈ జగదీష్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్య ద్వారానే సాంఘిక సమానత్వం వస్తుంది

### కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమరనాథ్

పిడుగురాళ్ళ, మేజర్ న్యూస్: సమాజంలో విద్య ద్వారానే సాంఘిక సమానత్వం వస్తుందని, దళితులు పేద వర్గాలు విద్యావంతులు అయితేనే దేశం అభివృద్ధి చెందుతుందని కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమరనాథ్ అన్నారు. కార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన మానవతా దినోత్సవం హ్యూమాలిటీ డే ని పిడుగురాళ్ల లెనిన్ నగర్‌లో కార్డ్స్ స్కూల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా వచ్చి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి స్కూల్ హెచ్ఎం జి.లత అధ్యక్షత వహించారు. అంబేద్కర్ ప్రచార సేవా సమితి అధ్యక్షుడు దేగల అబ్రహాం మాట్లాడుతూ డైరెక్టర్ ఫ్రాంక్ విశ్వనాథ్ జాతీయ స్థాయిలో పలు సేవా కార్యక్రమాలు చేసి దళిత జాతిలో గౌరవించే స్థాయికి వెళ్ళారని,ఆయన చేస్తున్న కార్యక్రమాలు తనకు పేరు తెచ్చాయని, సేవ చేయటం ద్వారానే మనసు ప్రశాంతంగా ఉంటుందన్నారు. కార్డ్స్ సంస్థ చైర్మన్‌గా పదవి చేపట్టి తద్వారా పేదలకు సేవ చేస్తున్నారన్నారు ఈ



కార్యక్రమంలో పిడుగురాళ్ల ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు రామఇశ్రాయేల్ మాట్లాడుతూ కార్డ్స్ సంస్థ 30 సంవత్సరాలుగా సేవ చేస్తుందని అన్నారు. మీటింగ్ అనంతరం కార్డ్స్ సంస్థ డెవలప్మెంట్ ఆర్గనైజర్ల కు 30 మందికి బట్టలు పంపిణీ చేసారు. జాతీయ హ్యూమన్ రైట్స్ జిల్లా ఉపాధ్యక్షులు ఓ జీవ దయామని, సుజాత , దళిత సేవా ధల్ మాచవరం తాళ్లూరి సురేష్ చందు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి , మిఠాయిలు పంచారు.

### భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే

## రెవెన్యూ సదస్సులు

### తహసిల్దార్ భవాని శంకర్



**ముప్పాళ్ళ, మేజర్ న్యూస్ :**

దీర్ఘకాలికంగా, అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ భవాని శంకర్ అన్నారు. బుధవారం మండలంలోని పలుదేవర్లపాడు గ్రామంలో జరిగిన గ్రామ రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల వద్దకే రెవిన్యూ యంత్రాంగం వచ్చి రైతుల, భూ సమస్యలను పరిష్కరించేందుకు ఇది మంచి వేదిక అన్నారు. అనంతరం గ్రామస్తుల నుంచి ఫిర్యాదులు, అర్జీలను స్వీకరించారు. వీటిలో ఐదు రెవెన్యూ శాఖకు సంబంధించినవి కాగ,రేషన్ కార్డులు, పింఛన్ల కొరకు 26 అర్జీలు వచ్చాయని అధికారులు వివరించారు. కార్యక్రమంలో మండల రెవిన్యూ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నారు.

### జర్నలిస్ట్ నరసింహారావు కుమార్తె

## నిశ్చితార్థ వేడుకలు

### వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కాసు, డాక్టర్ చింతలపూడి అశోక్, సర్పంచ్ జంగా సురేష్



**దాచేపల్లి, మేజర్ న్యూస్ :**

దాచేపల్లి సీనియర్ జర్నలిస్ట్ నేటి దినపత్రిక సూర్య దినపత్రికలో మొట్టమొదటి నుంచి పనిచేసి సూర్య దినపత్రికకు ఒక గుర్తింపు తీసుకువచ్చి మళ్లీ నూతనంగా ఏర్పడిన పలనాడు జిల్లా కు బ్యూరోగా సేవలందించిన బలుగూరి నరసింహారావు కుమార్తె రాగిణి నిశ్చితార్థ వేడుకలు దాచేపల్లి పట్టణంలో విజయభాస్కర కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, గురజాల మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి, పల్నాడు హాస్పిటల్ అధినేత డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్, గామాలపాడు సర్పంచ్ జంగా సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా వధూవరులు కాబోతున్న నరేంద్ర గోపి రాగిణి నీ ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన జంటను సుఖ సంతోషాలతో ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో దాచేపల్లి పట్టణంలో రాజకీయ నాయకులు జర్నలిస్టు మిత్రులు పాల్గొన్నారు.

## సత్తెమ్మ తల్లి సన్నిధిలో కన్నా

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:**

మాజీ మంత్రివర్యులు, సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అచ్చంపేట మండలం మాదిపాడు వద్ద వేంచేసి ఉన్న సత్తెమ్మ తల్లి ఆలయ సన్నిధిలో తన మొక్కుబడి తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. ఆలయంలో పూజ కార్యక్రమాలు నిర్వహించారు., రాష్ట్ర ప్రజలు అందరు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఐదేళ్ల వైసీపీ అరాచకం స్థానంలో 6 నెలల్లోనే అభివృద్ధికి బాటలు : చీఫ్ విప్ జీవీ

**వినుకొండ, మేజర్ న్యూస్:**

రాష్ట్రంలో ఐదేళ్ల వైసీపీ అరాచకం స్థానంలో కూటమి ప్రభుత్వం వచ్చిన 6 నెలల్లోనే ప్రజలు అభివృద్ధి బాటలు చూస్తున్నారని అన్నారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే ఆంజనేయులు. నాడు నేడు ఇదే బడ్జెట్ ఇదే వనరులున్నా కూటమి ప్రభుత్వం చేస్తున్న ఇదే అభివృద్ధిని జగన్ ఎందుకు ఎందుకు చేయలేక పోయారో చెప్పగలరా అని ప్రశ్నలు సంధించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 6 నెలలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా బుధవారం మీడియాతో మాట్లాడారు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ. ఈ సందర్భంగానే వైకాపా, జగన్ తీరుపై నిప్పులు చెరిగిన జీవీ కూటమి అభివృద్ధి బాట చూస్తున్న ప్రజలు జగన్ పోరుబాటను పట్టించుకునే పరిస్థితుల్లో లేరని ఎద్దేవా చేశారు. వైసీపీ అరాచకాలు, గంజాయి, గుట్కా వద్దని ప్రజలే ఛీకొట్టిన విషయం జగన్ గుర్తుంచుకోవాలని ఇకనైనా తీరు మార్చుకుంటే మేలని హితవు పలికారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు తిరిగి ప్రాణం పోశారన్నారు. స్వల్ప వ్యవధిలోనే పోలవరానికి రూ.12వేల కోట్లు, అమరావతి రూ.15వేల కోట్ల కేంద్రం సాయం సాధించడాన్ని కూటమి ప్రభుత్వం విజయంగా అభివర్ణించారు. ఇంటింటికీ రెట్టింపు సంక్షేమం, 1వ తేదీనే జీతాలతో ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనుదార్లు అందరు సంతృప్తితో ఉన్నారని తెలిపారు. అందుకు పూర్తి విరుద్ధంగా సాగిన జగన్ పాలనలో అప్పులు, హత్యలు తప్ప అయిదేళ్లలో రాష్ట్రానికి చేసింది గుండు సున్న అని చురకలు



వేశారు జీవీ. జగన్ పెంచిన ఆ రౌడీయిజం, గూండాయిజాన్ని అ ణిచి వేయడంతో పాటు గంజాయి, గుట్కాలు అమ్మాలంటే భయపడేలా తీసుకొచ్చామన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధికి కేరాఫ్‌గా ఆంధ్రప్రదేశ్ మారిందన్న జీవీ సీఎం చంద్రబాబు సహకారంతో డిప్యూటీ సీఎం పవన్ గ్రామాలకు రూ.4,500 కోట్లు విడుదల చేసి ఒకేసారి 30 వేలకుపైగా పనులు చేపట్టడం కొత్త చరి త్ర అన్నారు. గత ప్రభుత్వం అన్న క్యాంటీన్లు మూసేసి పేదవారి నోట్లో మట్టికొట్టిందని, కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా 198 అన్న క్యాంటీన్లను పునరుద్ధరించామని తెలిపారు. దీపం పథకం కింద 50 లక్షల మందికి లబ్ది చేకూర్చి ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామ న్నారు. ఐదేళ్లలో ఎక్కడా కొత్త రోడ్లు వేయలేదని, ఉన్న రోడ్లకు గుంతలు పెట్టారని, గుంతలు కూడా పూడ్చలేని దద్దమ్మ ప్రభుత్వాన్ని చూశామన్నారు. నేడు గుంతలను పూడుస్తున్న సమర్థమైన ప్రభుత్వాన్ని కూడా చూస్తున్నారన్నారు. సంక్రాంతి నాటికి ప్రతి గుంతను పూడ్చాలనే లక్ష్యంతో ముందుకెళు న్నామన్నారు. 16.437 పోస్టులతో మెగా డీఎస్సీ, పోలీస్ శాఖలో 6,100 ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకున్న విషయం గుర్తు చేశారు. లక్షలాది కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నా యని, మంత్రి లోకేష్ విదేశాలకు వెళ్లి అనేక కంపెనీలతో సంప్రదింపులు జరిపి పెట్టుబడులు తీసుకొస్తు న్నారని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రానికి 4 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, భవిష్యత్తులో లక్షల కోట్ల పెట్టుబడులు రాబోతున్నాయని పేర్కొన్నారు. ఈ నెల 14న శివశక్తి ఫౌండేషన్ ద్వారా ఉదయం 9.45 గంటలకు గంగినేని ఫంక్షన్ హాల్‌లో ఇంటర్ విద్యార్థులకు పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రముఖ లీడ్ ఇండియా శిక్షకులు కేవీ ప్రదీప్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించామన్నారు.. దానికి ప్రతి పిల్లవాడు హాజరయ్యేలా తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలని కోరారు.

# జర్నలిస్టులపై మోహనబాబు దాడి హేయమన చర్య

### మీడియాకు బహిరంగ క్షమాపణ చెప్పాలి, కాంగ్రెస్ పార్టీ, విలేకరులు, ప్రజా సంఘాలు.

### ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన

**చిలకలూరిపేట, మేజర్ న్యూస్:**

చిలకలూరిపేట :జర్నలిస్టుల పై సినీనటుడు మోహనబాబు దాడిని హేయమైన చర్యగా జర్నలిస్టు సంఘాలు, రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. కవరేజీకి వెళ్లిన మీడియా పై సినీ నటుడు మోహన్‌బాబు, ఆయన బౌన్సర్లు దాడికి పాల్పడి, మీడియా ప్రతినిధుల మైకులు లాక్కొని వారిపై దాడి చేసిన ఘటనకు నిరసనగాఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపు మేరకు ఏపీడబ్ల్యూజే పల్నాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శుల సూచనలమేరకు ఏపీడబ్ల్యూజే అనుబంధ మైన ప్రెస్ క్లబ్ చిలకలూరిపేటఆధ్వర్యంలో మంగళవారం ప్రెస్ క్లబ్ కార్యాలయం నుండి ర్యాలీగా ఎన్ ఆర్ టి సెంటర్ వద్దనున్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేసిన అనంతరం ర్యాలీగా తహసిల్దార్ హుస్సేన్‌కు వినతి పత్రం అందించారు.దాడి హేయమైన చర్య అడపా అశోక్‌కుమార్, పల్నాడు జిల్లా ఏపీయూడబ్ల్యూజే ఎగ్జిక్యూటివ్ మెంబర్ కార్యక్రమంలో పాల్గొన్న పల్నాడు జిల్లా ఏపీయూడబ్ల్యూజే కార్యవర్గ సభ్యుడు అడపా అశోక్‌కుమార్ మాట్లాడుతూ మీడియా స్వేచ్ఛకు భంగం వాటిల్లేలా సినీ నటులుమోహన్ బాబు ప్రవర్తించారని, ఆయనపై హత్యాయత్నం కేసు సైతం నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మీడియా ప్రతినిధుల రక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. మరోవైపు అయ్యప్ప మాలధారి అయిన విలేకరిపై దాడి చేయడం హేయమైన చర్యగా అయన అభివర్ణించారు. హత్యకేసు నమోదు చేసి, అరెస్టుచేయాలి ఎం రాధాకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జిదేశానికి ఫోర్త్ ఎస్టేట్‌లాంటి మీడియాపై దాడిని



సీరియస్‌గా తీసుకోని వెంటనే సినీ నటుడు మోహన్ బాబుపై హత్య కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎం రాధాకృష్ణ డిమాండ్ చేశారు. మీడియాకు బహిరంగ క్షమాపణ చెప్పాలి షేక్ అబ్దుల్ రౌఫ్, మాజీ మున్సిపల్ ఉప నాయకుడు నాలుగు గోడల మధ్య ఉన్నప్పుడే అది కుటుంబ సమస్య అని, పీఎస్ వరకు వెళ్లినప్పుడు అది వ్యక్తిగత సమస్య కాదని మాజీ కౌన్సిల్ ఉపనాయకుడు, టీడీపీ నాయకుడు షేక్ అబ్దుల్ రౌఫ్ చెప్పారు. తక్షణమే మోహన్ బాబు మీడియాకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రెస్ క్లబ్ సెక్రటరీ షేక్ దరియా వలి, క్లబ్ సభ్యులు కొచ్చర్ల చందు, సాతులూరి బెంజిమెన్ ,రావిపాటి రాజ, బండారు పెద్ద వీరయ్య, కొనికి సాంబశివరావు, కొండెపాటి రమేష్, కొమ్ము మోజేష్, మద్ది భాస్కర్, నారాయణ, నాదెండ్ల సుందర్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

# మొర్జంపాడు గ్రామంలో నగదు చోరీ

### కొనసాగుతున్న నగదు చోరీ దర్యాప్తు

**మాచవరం, మేజర్ న్యూస్**



మాచవరం మండలం మొర్జం పాడు గ్రామంలో పట్టపగలే మూడు లక్షల 50 వేల రూపాయల నగదును గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు సోమవారం జరిగిన ఈ సంఘటనపై గ్రామానికి చెందిన యారం నరసింహారెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్లో మంగళ వారం ఫిర్యాదు చేశారు దీనిపై దాచేపల్లి సిఐ భాస్కరరావు మాట్లాడుతూ నరసింహారెడ్డి కుటుంబ సభ్యులు పొలం పనుల నిమిత్తం వెళ్లడంతో ఇదే అదునుగా చూసిన గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తలాలు పగలగొట్టి బీరువాలో ఉన్న మూడు లక్షల 50 వేల రూపాయల క్యాష్ అంటే నగదు దొంగిలించారు నరసింహారావు ఫిర్యాదు మేరకు మాచవరం ఎస్ఐ కేసు నమోదు చేసుకొని క్లూస్ టీం ఆధ్వర్యంలో సీఐ భాస్కరరావు ఎస్ఐ సతీష్ వివరాలు సేకరిస్తున్నారు గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నగదు బంగారు ఆభరణాలను బ్యాంకు లాకరులో దాచుకోవాలని లేదా భద్రమైన ప్రదేశాల్లో ఉంచుకోవాలని సిఐ భాస్కరరావు తెలియజేశారు

# శ్రీకృష్ణ దేవాలయంలో గీతా జయంతి వేడుకలు

**మాచవరం , మేజర్ న్యూస్**



గీతా జయంతి వేడుకలు పురస్కరించు కొని మాచవరం శ్రీకృష్ణ దేవాలయంలో బుధవారం స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సంద ర్భంగా మహిళలు గీతా పారాయణం విష్ణు సహస్రనామ స్తోత్రం లలితా పారాయణం చదివి వినిపించారు గీతోపదేశం వల్ల శ్రీకృష్ణుడు ఆరోజు భగవద్గీతలో రాసిన ప్రతి ఒక్క శ్లోకం సమాజంలో ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలన్నారు అనంతరం మహిళా భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భజన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులకు ఆలయ కమిటీ ఉచిత ప్రసాదాలు అందజేశారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ





**మంగళగిరి మేజర్ న్యూస్:**
మంగళగిరి నియోజకవర్గ ప్రజల ఆరోగ్యాలకు కూటమి ప్రభుత్వం చేయూతనందిస్తుందని టీటీడీ పాలక మండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో టీడీపీ నాయకులు బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. మంగళగిరి పట్టణంలోని 25వ వార్డు హుస్సేన్ కట్టకు చెందిన కందుల వీర రాఘవులకు రూ 30,786 వేలు, 2వ వార్డుకు చెందిన కడియం హనుమంతురావు కుమారుడు సుజయివాన్ కు రూ 45,084 వేల విలువైన చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. 26వ వార్డుకు చెందిన షేక్ మీరాబీ గుంటూరు నగరంలోని విజయ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ముందస్తు చికిత్స చేయించుకోవడానికి సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ 60,000 వేల ఎల్వోసీ చెక్కును టీడీపీ నాయకులు ఆమె ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సిఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్కరూ కూడా ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతోనే సీఎం చంద్రబాబు నాయుడు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు ఊట్ల కనకదుర్గ మల్లేశ్వరి, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సుభాని, 2వ వార్డు అధ్యక్షులు సుఖమంచి గిరిబాబు, 26వ వార్డు అధ్యక్షులు ఉద్దంటి గాంధీ, పట్టణ కమిటీ సభ్యులు కారంపూడి చిరంజీవి, తాడిగిరి సుధీర్, రంగిశెట్టి బాబీ, ఊట్ల కనకమల్లికార్జున్ రావు,షేక్ సలీమ్ భాష, షేక్ హజరత్ అలీ, కాటు రవికుమార్, పాగోలు శంకర్, వాకా సంధ్య, బిట్రా కోటేశ్వరావు, షేక్ చిన్నతంగేళ్ల, గంజి లక్ష్మయ్య, పటాన్ నాగుల్ ఖాన్, బిట్రా సూర్యచంద్రరావు, కాటా బత్తుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్లో హిందువులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను

## - మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ కామెంట్స్

**గుంటూరు మేజర్ న్యూస్:**
క్రైస్తవులు రెండు రకాలుగా ఉన్నారని ఒకరు సేవా కార్యక్రమాలు చేసి దేశ అభివృద్ధికి సహకరించేవారు. రెండవ వారు క్రైస్తవ ముసుగులో దోచుకునేవారు.



గతంలో ఈస్ట్ ఇండియా కంపెనీ భారతీయులను దోచుకుంది.ఇప్పుడు జగన్ క్రైస్తవ ముసుగులో దోపిడీ చేస్తున్నాడు.క్రైస్తవ సోదరులు ఈ విషయాన్ని గుర్తించాలి. గుంటూరులో క్రైస్తవులకు ఇచ్చిన ఒక్క హామీ నెరవేర్చలేదు.క్రైస్తవుల కమ్యూనిటీ హాల్, అంబేద్కర్ భవనం, క్రైస్తవ సమాధుల స్థలం ఇలా దేనికి ఒక్క రూపాయి కేటాయించలేదు.బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న దాడులను ఖండిస్తున్నాను.హిందువులను కాపాడాల్సిన బాధ్యత అక్కడి ప్రభుత్వం పై ఉంది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు మెరిగల మణికుమార్, జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు పాలకాయల వెంకట్ , రాష్ట్ర బీసీ నాయకులు కానుమోలు సురేష్, పాల్గొన్నారు.

# పంటల బీమా పథకం సద్వినియోగం చేసుకోవాలి

## పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఏవో సుగుణా బేగం

**నూజెండ్ల , మేజర్ న్యూస్:**
రైతులు సాగుచేసిన నొటిఫైడ్ పంటలకు ఈ నెల 31 తేదీలోపు ప్రీమియం చెల్లించి పంటల బీమా పథకం సద్వినియోగం పరచుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి సుగుణా బేగం తెలిపారు. మండలంలోని ముక్కెళ్లపాడు, కొత్త జెడ్డావారిపాలెం గ్రామాలల్లో



వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధర్వంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కంది,వరి, మిరప పంటలను క్షేత్ర సందర్శన చేసి రైతులతో రైతు సేవా కేంద్రం వద్ద సమావేశం నిర్వహించారు. పంటల బీమా పథకం వల్ల కలిగే ప్రయోజ నాలు వివరించారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ సింగంశెట్టి బాల వెంకట ప్రసాద్, ఏఈవో ఏలీషా, గ్రామ ఉద్యాన సహాయకులు మురళీ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కొండ్రముట్లలో కోదండరామస్వామి విగ్రహ పునఃప్రతిష్ఠలో పాల్గొన్న జీవీ, మక్కెన



**ఈపురు, మేజర్ న్యూస్:**
ఎలాంటి దుష్టశక్తుల ప్రభావం, ఆటంకాల్లేకుండా రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించాలన్నదే ఎప్పుడూ తన కోరిక అన్నారు. ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి పథంలో పయనించాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో విలసిల్లాలనే ఎప్పుడూ దేవుడినీ ప్రార్థిస్తానని అన్నారు. బుధవారం ఈపూరు మండలం కొండ్రముట్లలో కోదండ రామస్వామి విగ్రహ పునఃప్రతిష్ఠ మహోత్సవంలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, గణపతి, దాసాంజనేయస్వామి విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా విగ్రహాల వద్ద జీవీ ఆంజనేయులు, మక్కెన ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితులు వేదాశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ నిర్వాహకులు వారిద్దరిని ఘనంగా సత్క రించారు. అనంతరం చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాటా్లడుతూ దేవుడి కృపతో ఇప్పటికే రాష్ట్రంలో మంచి ప్రభుత్వం వచ్చిందని, ప్రజలందరికీ కూడా మంచి జరుగుతోందని అన్నారు. ఇకపై అది మరింత వేగం పుంజుకోవాలన్నదే తన ఆకాంక్షగా తెలిపారు.

# రెండో రోజు శిక్షణ తరగతులు

**నూజెండ్ల, మేజర్ న్యూస్:**
సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి పావులూరి




ఉమాదేవి అధ్యక్షతన రెండో రోజు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఎల్ డి ఓ వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి చెందడానికి ప్రతి ఒక్క అధికారి కృషి చేయాలని తెలిపారు.

# మున్సిపల్ కార్మికులు ఐక్యంగా సమస్యలు పరిష్కరించుకోవాలి : తాళ్లూరి బాబురావు

**చిలకలూరిపేట, మేజర్ న్యూస్:**
చిలకలూరిపేట మున్సిపల్ కార్మికులు ఐక్యంగా మెలిగి సమస్యలు పరిష్కరించుకోవాలని సీపీఐ ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి తాళ్లూరి బాబురావు పిలుపు నిచ్చారు. బుధవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న బాబురావు మాట్లాడుతూ పట్టణాన్ని సుందరీకరణంగా తీర్చిదిద్దు టలో మున్సిపల్ కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, అలాంటి వారికి కనీస వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అనేక సమస్యల నడుమ మున్సిపల్ కార్మికులు పనిచేస్తున్నారని,. మున్సిపల్ అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు గాని వారి సమస్యలు పట్టించుకోని పాపన పోలేదన్నారు. జనాభా దృష్టిలో పెట్టుకొని కార్మికుల సంఖ్యను



పెంచాలని, కార్మికులకు పనిభారం తగ్గించాలని. ఇంజనీరింగ్ కార్మికు లకు సంక్షేమ పథకాలు వర్తించాలని కోరారు.ఈ ఎస్ ఐ,పిఎఫ్ సమస్యలు తక్షణమే పరిష్కరించాలన్నారు. అలాగే పర్మినెంట్ కార్మికులకు ఇవ్వాల్సిన సరెండర్ లీవులు, ఇంక్రిమెంట్లు అమలు చేయాలని కోరారు. పారిశుధ్య కార్మికులకు వృత్తి పరికరాలు, రక్షణ పరికరాలు సరఫరా చేయాలని డి మాండ్ చేశారు. యూనిఫారాలు ఇవ్వాలని, స్టిచ్చింగ్ చార్జీలను వెంటనే చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు, ఏఐవైఎఫ్ జిల్లా ఇన్‌చార్జి షేక్ సుబాని, మహిళా సమాఖ్య ఏరియా చెరుకుపల్లి నిర్మల, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ చిలక లూరిపేట శాఖ కార్యదర్శి చెంచయ్య, నాయకులు అక్కులయ్య, జయరావు, అంజయ్య, దేవసహాయం తదితరులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేట నియోజకవర్గంలో అంతులేని అవినీతి చేసిన మాజీ మంత్రి విడదల రజిని

## - జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజీ




**చిలకలూరిపేట, మేజర్ న్యూస్**

ప్రజాప్రతినిధిగా ఎన్నికైన వ్యక్తి ప్రజలకు సేవకుడి గా ఉండాలని, ప్రజా సమస్యలను తీరుస్తూ నీతి, నిజాయితీ, నిబద్ధతతో పని చేయాలని ఆలోచిస్తారని, ఇందుకు విరుద్ధంగా మాజీ మంత్రి, చిలకలూరిపేట మాజీ ఎమ్మెల్యే విడదల రజిని వ్యవహరించారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజీ ఆరోపించారు. బుధవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజీ మాట్లాడుతూ చిలకలూరి పేట చరిత్రలోనే జరగనంత అవినీతి విడదల రజిని పాలన కాలంలో చోటు చేసుకుందని విమర్శించారు. యడ్లపాడులోని శ్రీ లక్ష్మీబాలాజీ స్టోన్‌క్రషర్ యజమానులను బెదిరించి మాజీ మంత్రి విడదల రజిని, ఐపీఎస్ అధికారి పల్లె జాషువా రూ. 2.20 కోట్లు అక్రమంగా వసూలు చేసినట్లు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం తేల్చటం ఆమె అవినీతికి పరాకాష్ట అన్నారు.

**రాష్ట్ర వ్యాప్తంగా రజిని అక్రమాలపై విచారణ జరపాలి...**

పాలనను గాలికివదిలి, ఐదేళ్ల పాటు నియోజకవర్గంలోని తీవ్రమైన అవినీతి, దోపిడీకి పాల్పడిన మాజీ మంత్రి విడదల రజిని, ఆమె అనుచరులపై సమగ్ర విచారణ నిర్వహించి కఠిన శిక్షలు విధించాలని, బాధితులకు న్యాయం అందించేందుకు కృషి చేయాలని బాలాజీ కోరారు. ప్రస్తుతం విజిలెన్స్ దర్యాప్తులో అక్రమ వసూళ్లు నిజమని తేలాయని, ఈ విషయంలో బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటే మరికొంతమంది బాధితులు బయటకు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటికే ప్రతి రోజు విడదల రజిని బాధితులు తమకు న్యాయం చేయాలని పోలీసు స్టేషన్ చుట్టు క్యూకడుతున్నారని తెలిపారు. రైతుల నుంచి తక్కువ ధరకే కొనుగోలు చేసి గత ప్రభుత్వానికి మాత్రం మార్కెట్ కంటే రెండింతల అధిక ధరకు విక్రయించి సొమ్ము చేసుకున్నారని వెల్లడించారు. చిలకలూరిపేట మండలం పసుమర్రు రైతులు అప్పట్లో మాజీమంత్రి రజినికి ఇచ్చిన డబ్బులను తిరిగి వసూలు చేయించు కోవ డంలో సఫలీకృతులయ్యారని, పసుమర్రు శివారు గ్రామం గుదేవారిపాలెం రైతులు కూడా మాజీ మంత్రి అనుచరులు చేసిన మోసంపై పోలీసులకు ఫిర్యాదు చేశారని వెల్లడించారు. దీంతో పాటు నియోజకవర్గంలో సహజవనురులు సైతం దోపిడీకి గురయ్యాయని తెలిపారు. విడదల రజిని అక్రమాలపై నియోజకవర్గంలోనే ఈ స్థాయిలో ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని అక్రమాలకు పాల్పడ్డారో సమగ్ర విచారణ నిర్వహిస్తే బయటకు వచ్చే అవకాశం ఉందని చెప్పారు.

---

## బాజీ బాబా దర్గాను దర్శించుకున్న షహజాది



**పెదకాకాని, మేజర్ న్యూస్:**

పెదకాకాని గ్రామంలో వేంచేసియున్న హజారత్ సయ్యద్ బాజీ సహిద్ ఆవులియా బాజీ బాబా దర్గాను బుధవారం నేషనల్ మైనార్టీ కమిషన్ మెంబర్ సయ్యద్ షహజాది దర్శించుకున్నారు. వక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్ ముక్తియార్ భాష ఆలయం మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. దర్గాలోని బాబా ఆవులియాకు దాదర్ ను బహూకరించి ఆశీర్వాదం అందుకున్నారు. ఈ సందర్భంగా దర్గాను సందర్శించే యాత్రికులు వసతి, భోజనం చేయుటకు షెడ్లు, మహిళలు దుస్తులు మార్చుకునేందుకు గదులు నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ వక్ బోర్డు ప్రత్యేక అధికారి సిరిల్ బేగం, మండల టిడిపి అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ, మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సయ్యద్ ఆదాం సాహెబ్, వీఆర్వోలు, అనిల్, షర్మిల తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం సమావేశంకు హాజరైన బూసిరెడ్డి

**వినుకొండ, మేజర్ న్యూస్:**

వినుకొండ మండలం ఫీల్డ్ అసిస్టెంట్‌తో సమీక్ష నందు గ్రామంలో ఉన్నటు వంటి జాబు కార్డ్ వెరిఫికేషన్ చేసి చనిపోయిన వారి పేర్లు గుర్తించి వారి పేర్లు డిలీట్ చేయాలి జాబ్ కార్డు లేని వారి పేర్లను కూడా తీసుకోవాలి అని తెలియ పరచమన్నారు. గ్రామంలో పనికొచ్చే వాళ్ళని డిమాండ్ పెట్టి పని చేయించ వలసిందిగా కోరి ఉన్నారు. అదేవిధంగా 90 రోజులు హౌసింగ్ పని దినాలకు డిమాండ్ పెట్టి మాస్టర్ పేమెంట్ చేయవలసిందిగా కోరి ఉన్నారు. అదేవిధంగా పండ్ల తోటలు వేసిన రైతులకు వాచ్ అండ్ వార్డ్ పేమెంట్ చేయవలసిందిగా తెలిపినారు మీటింగ్ నందు ఏపీ ఓ టియేలు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



# విషపు ఎర్రలతో లద్దె పరుగు నివారణ

**గుంటూరు మేజర్ న్యూస్:**



మొక్కజొన్న పంటలో పొగాకు లద్దె పురుగు నివారణ కొరకు విషపు ఎర్రలను వాడాలని జిల్లా వనరుల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ శివ కుమారి సూచించారు. బుధవారం మండలంలోని నార్నేపాడు, పలుదేవర్ల పాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో శివ కుమారి మాట్లాడుతూ విషపు ఎర్రలను తయారు చేసుకునేందుకు ఒక లీటర్ మోనోక్రోటో పాస్ 10 కేజీల తవుడు రెండు కేజీల బెల్లం ఉండలుగా చేసుకొని పొలంలో చల్లవలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి యం.అరుణ మాట్లాడుతూ ఇప్పుడు బంగాళాఖాతంలో ఉన్న తుఫాను వలన వచ్చే 2-3 రోజుల్లో వర్షం పడే అవకాశం ఉన్నట్లుగా వాతావరణ శాఖ చెబుతున్న నేపథ్యంలో వరిపంట కోతలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. రబి పంటకు గాను పంట నమోదు చేయడం జరుగుతుంది. మొక్కజొన్న, శెనగ, వేసిన రైతులు పంటను గవర్నమెంట్ మద్దతు ధరకు అమ్ముకోవాలన్న, వరి పంటల భీమా కింద నమోదు చేసుకోవాలన్న ఈ క్రాప తప్పనిసరి అని తెలియచేశారు. దాళ్వా వరి వేసే రైతులు పంటల భీమా కొరకు ఎకరానికి 630 చెల్లించి నమోదు చేసుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రియాంక, శ్రీనివాసరావు, ఆయా గ్రామ రైతులు, నాయకులు పాల్గొన్నారు.

## పార్టీ సభ్యత్వ నమోదును పార్టీ నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి : ఎమ్మెల్యే పుల్లారావు

**చిలకలూరిపేట, మేజర్ న్యూస్:**



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ నేతలంతా ప్రతిష్టాత్మకంగా తీసుకుని రాష్ట్ర పార్టీ మనకు ఇచ్చిన లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేయాలని పార్టీ నేతలకు, స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు దిశా నిర్దేశం చేశారు. ప్రత్తిపాటి పుల్లారావు నివాసంలో బుధవారం ఉదయం పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జి లతో ఎమ్మెల్యే సభ్యత్వ నమోదు కార్యక్రమం పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ 5 లక్షల భీమా సౌకర్యాన్ని రెండు సంవత్సరాలపాటు కల్పిస్తున్న విషయాన్ని పార్టీ శ్రేణులు ప్రజలకు తెలియజేస్తే మరింత మంది క్రియాశీల సభ్యులుగా పార్టీలో చేరతారని ఆయన తెలిపారు. అలాగే రాష్ట్ర పార్టీ నిర్దేశించిన సభ్యత్వ లక్ష్యాన్ని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని పార్టీ నేతలను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి, త్వరలో ప్రభుత్వం ఇవ్వనున్న కొత్త పెన్షన్లు, రేషన్ కార్డులు, హౌసింగ్ పథకం వంటి సామాన్య ప్రజలు ఆశించే వివిధ పథకాలను,అర్హులైన పేదవారికి అందే విధంగా పార్టీ శ్రేణులు పని చేయాలని ఆదేశించారు. సమావేశంలో నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, ఎస్ ఎస్ సుభాని మరియు 3 మండలాల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలు పాల్గొనడం జరిగింది.

## ఫిర్యాదులు తక్షణమే పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**టిడిపి జాతీయ కార్యాలయంలో ఫిర్యాదులు స్వీకరణ**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



మంగళగిరిలోని జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు "ప్రజా వేదిక" (గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని కార్యకర్తలు,ప్రజల నుండి వినతులు స్వీకరించి వారి సమస్యలు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజలు తమ సమస్యలను చెప్పుకునేందుకు తరలివచ్చారు. వైఎస్సార్?సీపీ నాయకుల అరాచకాలు, భూదోపిడీల మీద ఎక్కువ సంఖ్యలో ఫిర్యాదులు వచ్చాయని వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదని, స్పందన పేరుతో ప్రజలను మభ్యపెట్టారని, అనేక సమస్యలు పెండింగ్లో ఉంచారని, అందుకూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత వస్తున్న ఫిర్యాదులే సాక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం పరిష్కరించగల ఫిర్యాదులను వాటి శాఖలకు పంపించి వీలైనంత త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అర్జీదారులకు గళ్ళా మాధవి హామీ ఇచ్చారు.

## పైప్ లైన్ లీకులు మరమ్మతు చేయాలని కమిషనర్ ఆదేశం



**గుంటూరు, మేజర్ న్యూస్ :** తక్కెళ్లపాడులో ప్రధాన పైప్ లైన్ పై ఏర్పడిన లీకు మరమ్మత్తు పనులను నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాల జారీ దీంతో బుధవారం నీటి సప్లై అనంతరం జిఎంసి ఇంజినీరింగ్ అధికారులు. మంచినీటి పైపు నీకు మరమ్మతులు చేపట్టారు. షెడ్యూల్ మేరకు పనులు పూర్తి చేయాలనీ, పనులను డిఈఈ, ఈఈ లు నేరుగా పర్యవేక్షణ చేసి వేగంగా, నాణ్యాతా ప్రమాణాల మేరకు జరిగేలా చూడాలని ఆయన ఆదేశించారు.

# తుస్సు మన్న జగన్ ఉద్యమబాట

- నయవంచనకు జగన్ బ్రాండ్ అంబాసిడర్
- మన్నవ మోహనకృష్ణ విమర్శ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ప్రజల్లో ఎన్నడూ చూడని వ్యతిరేకత ఏర్పడిందని వైకాపా పార్టీ అధినేత జగన్ చేస్తున్న విమర్శల్లో వాస్తవం లేదని ఏపీ టెక్నాలజీ సర్వీస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ గురువారం విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నయవంచనకు జగన్ బ్రాండ్ అంబాసిడర్ అని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తోందని ఈ విషయాన్ని ప్రజలు చూస్తున్నారని ఆయన చెప్పారు. విద్యుత్ ఛార్జీల పెంపు, ధాన్యం సేకరణలో దళారుల రాజ్యం, మద్దతు ధర దక్కకపోవడం, ఫీజు రీయింబర్స్మెంట్ అంశాలు వంటి సమస్యలపై బుధవారం నుంచి ఉద్యమబాట పట్టే కార్యక్రమాలకు వైసీపీ నాయకుడు జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపుకు ప్రజల నుంచే కాకుండా సొంత పార్టీ నేతల నుంచి ఎటువంటి స్పందన లేదని మన్నవ చెప్పారు. జగన్ కు ఉద్యమ బాటపట్టే అర్హత ఉందా? అని సామాన్యుడితో పాటు సొంత పార్టీ నేతలే ప్రశ్నిస్తున్నారని, అలాంటి వ్యక్తి కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తూ ఉద్యమాలు చేస్తామంటూ భయలుదేరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జగన్‌కు ఉద్యమ బాటపట్టే అర్హత ఉందా? ఐదేళ్ల పాటు ఏం ఉద్ధరించారని ఉద్యమం పేరుతో రోడ్డెక్కుతున్నారో చెప్పాలని నిలదీశారు. ఈ మేరకు బుధవారం మన్నవ మోహనకృష్ణ మీడియాతో మాట్లాడుతూ... వైసీపీ అధికారంలోకి వచ్చిన అనంతరం ఇచ్చిన హామీలు ఏవిధంగా గాలికి పోయాయో ప్రజలకు తెలుసునని కాబట్టే మొన్నటి ఎన్నికల్లో ప్రజలు 11



సీట్లకే పరిమితం చేయడం జరిగిందన్నారు. జగన్ ఇచ్చిన హామీల్లో ఏ హామీ అమలు చేశారో సూటిగా చెప్పాలన్నారు. "మద్యపాన నిషేధం చేశారా? సీపీఎస్ రద్దు చేశారా? పోలవరం పూర్తి చేశారా? రోడ్లు వేశారా? కనీసం గుంతలైనా పూడ్చారా? ముఖ్యమైన హామీలను పక్కన పెట్టి హామీలు అన్నీ అమలు చేశాం అంటూ అడ్డంగా అబద్దాలు చెప్పడానికి సిగ్గు అనిపించడం లేదా? రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేశారు. శాంతిభద్రతలను గాలికొదిలేశారు, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి లాఠీలతో కుళ్ళ బొడిపించారు. ఇసుకను, మట్టిని బొక్కేశారు. పన్నుల భారంతో ప్రజలను పీల్చి పిప్పి చేశారు. సంపద సృష్టించకుండా, రాష్ట్రం నెత్తిన పది లక్షల కోట్ల అప్పుల కుంపటి పెట్టారు. దేశంలోనే ఎక్కడాలేని విధంగా ఐదేళ్లలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన జగన్... తాను పైసా పెంచలేదని, చంద్రబాబు సీఎం అయ్యాక మళ్లీ బాదుడే బాదుడు మొదలుపెట్టారని అబద్దాలకు తెగబడ్డాడు. సిగ్గు లేకుండా తన పాపాలను కూటమి ప్రభుత్వానికి చుట్టాలని ఆందోళనకు సిద్ధం కావడం దారుణం. ప్రజలకు ఐదేళ్లలో మీరు చేసిన మంచి ఏమిటి? చెత్త పన్ను, ఆర్టీసీ ఛార్జీల పెంపు, ఏటా ఆస్తి పన్నుల పెంపు, ఉచిత ఇసుక విధానం రద్దు, పేదలకిచ్చే కిలో కందిపప్పులో కోత పెట్టడమా? ఇష్టాను సారం మద్యం ధరలు పెంచడమా? అవినీతితో రాష్ట్రాన్ని లూటీ చేయడమా మంచి పాలన అంటే? దౌర్జన్యాలు, దోపిడీలు, అక్రమాలు, నిర్బంధాలు, దమనకాండలు, బెదిరించి ఆస్తులు గుంజుకోవడమా? ఐదేళ్ల పాలనలో చేయాల్సిన అరచకాలన్నీ చేసి, రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసి మేం మంచి చేశాం అని జగన్ పదేపదే చెప్పడం దుర్మార్గం. జగన్ ఐదేళ్ల పాలనలో నిరుపేదలు, మధ్యతరగతి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలే ఎక్కువ బలైయ్యారు. అందుకే ప్రజలు చాలా తెలివిగా ఎక్కడ కొట్టాలో అక్కడ కొట్టారు. నన్ను ఏం పీకలేరు అంటూ బీరాలు పలికిన మీకు ప్రజలు పంగనామాలు పెట్టారు. ఉద్యమాలు అంటూ మీరు చెయ్యబోతున్న జగన్నాటకాలు ప్రజలు తెలుసుకోలేనంత అమాయకులు కాదన్న విషయాన్ని తెలుసుకోవాలి. అడుగడుగునా పేదల నడ్డివిరిచి వేల కోట్లు పిండుకున్న మీరు... నేడు అధికారం దూరం కావడంతో ఇప్పుడు మొసలి కన్నీళ్లు కారుస్తూ ఉద్యమాల బాట పడతాననడం నీచమైన చర్య. ఉద్యమానికి బయలుదేరే ముందు ఆత్మ విమర్శ చేసుకోవాలి." అని మోహనకృష్ణ సూచించారు.

## వీధి కుక్కల నియంత్రణకు చర్యలు : కమిషనర్ శ్రీనివాసులు వెల్లడి

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వీధి కుక్కల నియంత్రణ చర్యల కోసం నియోజకవర్గాల వారీగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో వీధి కుక్కల కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, యాంటీ ర్యాబీస్ వ్యాక్సినేషన్ కోసం ఏటుకూరు రోడ్ లో ప్రత్యేకంగా స్ప్రేమ్ వెల్ఫేర్ వెల్ఫేర్ సొసైటీ చేస్తుందన్నారు. నగర పరిధిలో సమర్థవంతం తంగా



జరిగేందుకు గుంటూరు తూర్పు, పశ్చిమ, ప్రత్తిపాడు నియోజకవర్గాలకు ప్రత్యేకంగా వాహనాలు, సూపర్వైజర్, డాగ్ క్యాచర్లకు విధులు కేటాయించామని తెలిపారు. వీధి కుక్కలను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలు ప్రతి రోజు ప్రజారోగ్య అధికారులు అందించే షెడ్యూల్, పిజిఆర్ఎస్, 103 సెల్ ఫిర్యాదుల మేరకు ఉదయం 6 నుండి 8, 10 నుండి 1 గంట వరకు విధులు నిర్వహించాలన్నారు. ఆయా వార్డ్ లకు ఈ బృందాలు వచ్చినప్పుడు స్థానిక శానిటేషన్ కార్యదర్శి, ఇన్స్పెక్టర్లు తమ ప్రాంతంలో పట్టుకున్న కుక్కలు, తిరిగి వదిలిన వివరాలను ప్రత్యేక రిజిస్టర్ లో నమోదు చేసుకోవాలని ఆదేశించారు.

# మానసిక ఉల్లాసాన్ని పెంచేందుకు క్రీడలు దోహదం : జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ వెల్లడి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఆటలు, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు, మానసిక ఉల్లాసాన్ని, పెంపొందిస్తాయని- గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అన్నారు. బుధవారం పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా వార్షిక పోలీస్ స్పోర్ట్స్ – గేమ్స్ మీట్ పోటీలు-2024 ను జిల్లా పోలీస్ అధికారులతో కలసి జిల్లా ఆటలు , క్రీడల జెండాను ఎగురవేశారు. అనంతరం, క్రీడా జ్యోతిని వెలిగించి శాంతి కపోతాలు , కలర్ బెలూన్ల మధ్య స్పోర్ట్స్ – గేమ్స్ మీట్ ను ఎస్పీ సతీష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం బందోబస్తు, శాంతిభద్రతల పరిరక్షణ, వీఐపీలు – వీవీఐపీల పర్యటన విధులు, నేరస్తుల అన్వేషణ, రోడ్డు ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాలు అంటూ ఎన్నో విధుల్లో నిమగ్నమై, నిత్యం





హడావుడిగా ఉండే పోలీసులకు వారి మానసిక ఉల్లాసాన్ని స్పోర్ట్స్ గేమ్స్ మీట్ పెంపొందిస్తాయని చెప్పారు. నిత్యం నిర్వహించే విధులకు స్వల్ప విరామాన్ని ఇచ్చి, వారి ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించే విధంగా వారిలోని క్రీడా ప్రతిభను వెలికి తీసి, వారి సామర్థ్యాన్ని నిరూపించడానికి ఈ క్రీడలు ఎంతగానో దోహదపడతాయన్నారు. క్రీడల కోసం శిక్షణ నుండి వచ్చే క్రమశిక్షణ వ్యక్తులకు జవాబుదా రీతనం, బాధ్యతను బోధిస్తుంది. టీమ్ స్పోర్ట్స్లో పాల్గొనడం నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేస్తుంది, ఎందుకంటే ఒకరినొకరు ప్రోత్సహించుకోవడం, ఉమ్మడి లక్ష్యాన్ని సాధించడానికి సమిష్టిగా వ్యూహరచన చేయడం ఈ ఆటలు, క్రీడల వలన అలవాటు అవుతాయని చెప్పారు. గుంటూరు జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ క్రీడలు

**వార్షిక పోలీస్ స్పోర్ట్స్ ప్రారంభం**

మరియు ఆటలో పోటీలు ఈనెల 11.12. 2024 తేదీ నుండి 13.12.2024 తేదీ వరకు జరగనున్నాయని, చెప్పారు. ఈ పోటలలో 8 విభాగాల(6 పోలీస్ సబ్ డివిజన్లు, 1- ఏ ఆర్ విభాగం, 1-హెడ్ క్వార్టర్ విభాగం) నుండి సుమారు 150 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటారు. పోటీల్లో పరుగు పందాలు, కబడ్డీ, కోకో, లాంగ్ జంపు, హై జంప్, షార్ట్ పుట్, షటిల్, టెన్నిస్, టగ్ ఆఫ్ వార్ మొదలగు వివిధ క్రీడలు ఆటలకు సంబ ధించి పోటీలు నిర్వహించబ డతాయి. ఈ సందర్భంగా ఎస్పీ పురుషుల, స్త్రీల వంద మీటర్ల పరుగు పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో ఎస్పీతో పాటు అదనపు ఎస్పీలు. జీవి రమణమూర్తి కె.సుప్రజ, ఏ .హనుమంతు, డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.